www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 8 మే 2023

4

చిత్తూరు



నేడు నగరపాలక కార్యాలయంలో 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం (8.5.2023) ఉదయం 10.30 గంటల నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. అన్ని వార్డు సచివాలయాల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 08572-232745, వాట్సప్ నెంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

పది ఫలితాల్లో..

మెరిపించిన హాస్టల్ విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:



సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి డిడి నరసింహులు

ఇంటర్వ్యూ

ఈ ఏడాది పదో తరగతి పరీక్షాఫలితాల్లో సాంఘీక సంక్షేమశాఖ ద్వారా నడుస్తున్న సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఐరాల మండలం ప్రభుత్వ సంక్షేమ బాలికల సాంఘీక సంక్షేమ వసతి గృహం విద్యార్థిని ఆస్మా 572 మార్కులు సాధించారు. అలాగే 10 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు. సదుం మండలం బాలుర వసతిగృహం విద్యార్థి రూపేష్ 571, యాదమరి బాలికల వసతి గృహం విద్యార్థిని శ్రీజా 556, చౌడేపల్లి బాలికల వసతి గృహం విద్యార్థిని మౌనిక 542, మధులిక 516 పుంగనూరు బాలికల వసతి గృహం విద్యార్థిని చైతన్య 534, హేమలత 525, పుంగనూరు బాలుర వసతి గృహం విద్యార్థి గోపిచంద్ 507 మార్కులు సాధించారు. అలాగే జిల్లా వెనుకబడ్డ తరగతుల సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు 291 మంది రాయగా ఇందులో 152 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని సాంఘీక సంక్షేమశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి నరసింహులు తెలిపారు. గతంలో కంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాడు-నేడు ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ అన్ని వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతోంది. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది. మారి మెనూ ప్రకారం వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. మారిన పరిస్థితుల్లో ప్రభుత్వ వసతి గృహాల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి: ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు ఎంత మంది హాజరైయ్యారు, ఉత్తీర్ణత శాతం ఎంత...?

ఇన్‌ఛార్జి డిడి: పదో తరగతి పరీక్షలకు ఈ విద్యాసంవత్సరంలో 291మంది హాజరు కాగా 152మంది ఉత్తీర్ణయ్యారు. ఉత్తీర్ణతాశాతం 52.23గా ఉంది.

ప్రజాశక్తి: సాంఘీక సంక్షేమశాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలేవి..?

ఇన్‌ఛార్జి డిడి: సాంఘీక సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, జగనన్న విద్యాదీవెన ఉపకార వేతనాలు, జగనన్న వసతి దీవెన, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, కులాంతర వివాహాలకు ప్రోత్సహం, ఎస్సీ ఉపప్రణాళిక అమలు, జగ్జీవన్ జ్యోతి పథకం, అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి అమలు చేయడం జరుగుతోంది.

ప్రజాశక్తి : సాంఘీక సంక్షేమ వసతి గృహాలెన్ని ఉన్నాయి...?

ఇన్‌ఛార్జి డిడి: సాంఘీక సంక్షేమశాఖ పరిధిలో ఉమ్మడి జిల్లాలో 61 బాలుర వసతి గృహాల్లో 2,691 మంది ఉన్నారు. మొత్తం 87 బాలురు, బాలికల వసతి గృహాల్లో 3వేల మందికి పైగా వసతి పొందుతున్నారు. అలాగే కళాశాల వసతి గృహాల్లో రెండు వేల మంది వసతి పొందుతున్నారు.

ప్రజాశక్తి: నాడు- నేడుతో వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించారా..?

ఇన్‌ఛార్జి డిడి: నాడు- నేడు కింద ఎంపిక చేసిన వసతి గృహాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. విద్యార్థులకు అసరమైన మరుగుదొడ్లు, తాగునీరు, ప్రహరీ గోడల నిర్మాణం చేపడుతున్నారు. జిల్లాలో నాడు-నేడు కింద ఎంపిక చేసిన వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగింది.

గిరిజ(జీవ)నం దుర్భరం..!

- ఎస్టీ కాలనీ దరిచేరని మౌలిక వసతులు
- కూడు, గూడు, నీరు కరువై అవస్థలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- కాలనీలో సిపిఎం బృందం పర్యటన



యానాది కాలనీలో గుడిసెలు

ప్రజాశక్తి- యాదమరి:

గిరిజనుల అభ్యున్నతే... పల్లెప్రగతి మా అభిమతం.. పేదలు ఎక్కడుంటే.... అక్కడ మేముంటాం... నిరుపేదలజాతే... మాజాతి.. పేదల అభ్యున్నతితోనే దేశ అభివద్ధి... అని ప్రస్తుత ప్రభుత్వం ఒక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నాయి. అయితే పల్లెల్లో అభివద్ధి పడకేయగా గిరిజనులకు నిలువ నీడలేదు... తినేందుకు తిండి లేదు.. కట్టుకోవడానికి సరైన బట్టలేదు... నిరుపేదరికం... నిరక్షరాస్యత... పస్తులతో సహజీవనం. వెరసి దుర్భరజీవనం.. ఇది యాదమరి మండలంలోని దాసరపల్లి గ్రామపంచాయతీ ఆరి మాకులపల్లి ఎస్టీ కాలనీ గిరిజనుల దుస్థితి...

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న పేదల జీవితాల్లో వెలుగు నిండ లేదు. ఎస్సీ, ఎస్టీల కోసం అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించే పాలకులు ఎందుకు ఎస్టీ కాలనీలో నీరు, నీడ, మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోవడం లేదు.

చిత్తూరు జిల్లాకలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో యాదమరి మండలం దసరాపల్లి గ్రామపంచాయతీ ఆరిమాకులపల్లి ఎస్టీ కాలనీవాసులకు నివాసస్థలం లేకపోవడంతో 2010 సంవత్సరం అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రద్యుమ్న ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్టీలకు రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి 22 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇప్పించారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ కాలనీ నందు సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో అక్కడ ఉన్నవారు మూలకొకరు వెళ్లిపోయారు. ప్రస్తుతం 12 కుటుంబాల వారు నివాసముంటున్నారని అన్నారు. ఆరిమాకులపల్లి గ్రామంలో ఎస్టీకాలనీ ఏర్పాటు చేసి ఇప్పటికి 12 సంవత్సరాలు గడుస్తున్నా... సబ్‌ప్లాన్ నిధులు మంజూరు అవుతున్న... ఎస్టీకాలనీలో మాత్రం సబ్‌ప్లాన్ నిధులు వినియోగించిన దాఖలాలు లేవు. సబ్‌ప్లాన్ నిధులు నందు వీధిదీపాలు ఏర్పాటుకు వీధులందు విద్యుత్‌పోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలున్నా ఆ కాలనీలో ఇంతవరకు వీధి దీపాలుకు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం ఉన్న ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, విద్యుత్ మీటర్లు అమర్చాలని విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు గిరిజనులు అధికారులకు విన్నవించిన విద్యుత్ అధికారులు నిమ్మకు నీరుఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అలాగే వారికి ప్రస్తుతం నివాసం ఉంటున్న వారికి పక్కా ఇల్లు మంజూరు చేయాలని హౌసింగ్ అధికారుల వద్ద తిరుగుతున్న వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గిరిజన ప్రజలు వాపోతున్నారు.

ఎస్టీ కాలనీలో తాగునీటి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు మరమ్మతులు గురై సంవత్సరం రోజులు గడుస్తున్న ఇటు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని సిపిఎం బందం దష్టికి తీసుకెళ్లారు. గ్రామ సచివాలయం, గ్రామ పంచాయతీ అధికారులకు బోరు మరమ్మతు చేపట్టాలని విన్నవిచ్చుకున్న ఫలితం లేదు. నీళ్లు లేకపోవడంతో చుట్టుపక్కల వ్యవసాయ రైతుల పొలాల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. గిరిజనులకు గ్రామంలో ఒకరి కూడా పక్క గహాలు లేకపోవడంతో పూరి గుడిసెల్లోని నివాసం ఉంటున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వారి జీవనం దుర్భరంగా కాలం గడుస్తున్నది .పక్క గహాలు మంజూరు చేయాలని ,తాగేందుకు నీటి సౌకర్యం కల్పించాలని, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీల కోసం అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించే పాలకులు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వారి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పక్కా గృహాలు ఏర్పాటు చేయాలి: యానాది కృష్ణయ్య



మేం పూరిగుడిసెలో నివాసం ఉంటున్నాము. వర్షం వస్తే ఇల్లు మొత్తం కురుస్తుంది. మాకు పక్కా గహం మంజూరు చేయాలని ఎన్నిసార్లు ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. మా కాలనీలో ఇంతవరకు ఒక్కపక్క ఇళ్లు కూడా లేదు. అధికారులు స్పందించి మాకు ఇల్లు మంజూరు చేయాలని మొక్కుతున్నాం.

వీధిలైట్లు ఏర్పాటు చేయండి: మాయ



మా కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి మామా ఇళ్లకు కరెంటు సర్వీసు కావాలని కరెంటు అడిగితే పట్టించుకోవడం లేదు. మా ఇండ్లు చుట్టూ పొలాలు తోపులు ఉండడంతో రాత్రిలందు పాములు అధికంగా ఉన్నాయి. చిన్నపిల్లలు ఉన్నారు చీకటి కావడంతో పాముల బెడద ఎక్కువగా ఉంది. మా కాలనీలో విద్యుత్ పోల్స్ నాటినాటి కరెంటు సౌకర్యం కల్పించాలని అధికారులు వేడుకుంటున్నాం.



మరమ్మతుకు గురైన బోరును సిపిఎం నాయకులకు చూపుతున్న కాలనీ మహిళ

తాగునీరు కోసం పొలాల వద్దకు వెళ్లాల్సిందే..: లక్ష్మి



మా గ్రామంకు గవర్నమెంట్ బోరు వేశారు. గ్రామంలో సంవత్సరం రోజులుగా నీళ్లు రావడం లేదు. మోటారు రిపేర్ అయిపోవడంతో నీళ్లు రావడం లేదు. నీళ్లు లేకపోవడంతో మేము రైతుల పొలాల్లో వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తుంది బోరు మరమ్మతు చేపట్టాలని కోరుకుంటున్నాము.

ఎస్టీ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం..

- మండల అభివృద్ధి అధికారి శివరాజ్



దసరాపల్లి ఎస్టీకాలనీలో మౌలిక సదుపాయాలైన విద్యుత్ సౌకర్యం, తాగునీటి సమస్య పరిష్కారం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం.

యానాదులను పట్టించుకోండి

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

ఆరుమాకులపల్లి యానాదుల సమస్యలను వెంటనే పట్టించుకోవాలని కాలనీలో పర్యటించిన సిపిఎం బందం డిమాండ్ చేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడారు. గతంలో ఉన్న కలెక్టర్ ప్రద్యుమ్న ఊరికి దూరంగా ఉన్న యానాదులను ప్రవేట్ స్థలాన్ని కొని ఇండ్ల స్థలాలు కోసం కేటాయించారు. గత 12 సంవత్సరాలుగా మండల అభివద్ధి అధికారులు ఎస్టీ కాలనీకి సబ్‌ప్లాన్ నిధులు ఎందుకు కేటాయించలేదు. నిధులు కేటాయించపోవడంతో ఎస్టీ కాలనీలో మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. దసరాపల్లి గ్రామపంచాయతీలో సబ్‌ప్లాన్ నిధులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి. ఎస్టీకాలనీ కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు అప్పటినుంచి ఇప్పటివరకు యానాదులు వైపు చూడని అధికారుల తీరు బాధాకరం. ఎస్టీ సంక్షేమ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఎవరూ కూడా యానాధలు ఇండ్ల విషయంలో కానీ రోడ్డు విషయం మరిచారు. జిల్లా కలెక్టర్ సమావేశాలు జరుపుతూ ప్రతి ఊరికి స్మశానం లేకుండా ఉండకూడదని చెప్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం స్మశానం కేటాయించకపోవడం దుర్మార్గం. ఉన్న చేతి బోర్లు నీరు రాకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఏమైపోయాయో అర్థం కాని పరిస్థితి. ప్రభుత్వం మాత్రం ఎస్సీ ఎస్టీలకు అన్ని నిధులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్తున్న ఇక్కడ మాత్రం ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. అధికారుల లోపమా లేక ప్రజాప్రతినిధుల లోపమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి యానాధులకు ఇండ్లు, రోడ్డు, తాగునీరు స్మశానం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు కాంజీవరపు సురేంద్ర,యాదమరి రాజేష్ పాల్గొన్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణమే..

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణమే. వీకెండ్ కూడా రష్ పెద్దగా లేకపోవడంతో భక్తులు పెద్దఇబ్బంది పడకుండానే స్వామివారిని దర్శించు కుంటున్నారు. వర్షాలు, తుఫాను హెచ్చరికలతో భక్తులు తమ తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని చెబుతున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని పది కంపార్ట్ మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. నడకదారి వచ్చే భక్తులకు నాలుగు గంట సమయంలోనే శ్రీవారి దర్శనం పూర్తవుతుందని టిటిడి అధికారులు తెలిపారు. ఉదయం ఏడు గంటలకు సర్వదర్శనం క్యూలైన్‌లోకి టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు మాత్రం పన్నెండు గంటల పాటు శ్రీవారి దర్శన సమయం పట్టే అవకాశముందని తెలిపారు. అలాగే రూ.300ల శీఘ్రదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. నిన్న తిరుమల శ్రీవారిని 76,392 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 36,248 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.83 కోట్లు వచ్చిందని అధికారులు వెల్లడించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలు రావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

'ఐసర్'లో కార్మికుల చేత వెట్టి చాకిరీ

- కానరాని మౌలిక వసతులు
- పారిశుధ్యం మరింత అధ్వానం
- రోగాలభారిన భవన నిర్మాణ రంగం కార్మికులు
- ఒకరు మృతి, పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- బాధితులను పరామర్శించిన సీఐటీయూ నాయకులు



బాధితులను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:


తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగాలపల్లి సమీపంలో నిర్మిస్తున్న ఐసర్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్)లో భవన నిర్మాణ రంగ వలస కార్మికులు అడుగడుగునా వివక్షకు గురవుతున్నారు. కనీస మౌలిక వసతులకు నోచుకోక దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ ఆ వలస కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీసం వారి యోగక్షేమాలు పట్టించుకోని పరిస్థితి. దీంతో ఐసర్ నిర్మాణంలో భాగస్వాములైన సుమారు 1100మంది వలస కార్మికులు నిత్యం అనారోగ్యం భారిన పడుతూ సతమతమవుతున్నారు. ఈ క్రమంలో గత వారం రోజులుగా సుమారు 30మంది కార్మికులకు సుస్తి చేయడంతో కాంట్రాక్టరే ఎవరికి తెలియకుండా ప్రైవేటుగా వైద్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సుశీల్ కుమార్(33) అనే కార్మికుడు శనివారం తీవ్ర అనారోగ్యానికి గురికాగా, ఆయన్ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించడం గమనార్హం. వివరాల్లోకి పోతే...

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగాలపల్లి వద్ద నిర్మిస్తున్న ఐసర్ లో మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్, చండీగర్ రాష్ట్రాలకు చెందిన సుమారు 1100 మంది భవన నిర్మాణంగా వలస కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా డిఇసి కంపెనీ పరిధిలో ఒప్పంద కార్మికులుగా ఐసర్ నిర్మాణాలను చేపడుతున్నారు. అయితే సదరు కంపెనీ వీరికి వసతి సదుపాయాలు కల్పించకపోవడంతో కార్మికులంతా రేకుల షెడ్లలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రేకులషెడ్ల వద్ద కనీస మౌలిక వసతులు లేకపోవడంతో మలం, మూత్ర విసర్జన అక్కడే చేయాల్సి రావడం విచారకరం. కార్మికులు నివసించే చోట ఏమాత్రం పరిశుభ్రత లేకపోవడంతో నిత్యం వ్యాధులు భారినపడాల్సి వస్తోంది. ఈనేపథ్యంలోనే గత మూడు రోజులుగా 30మంది కార్మికులు తీవ్ర అశ్వస్థతకు ఆసుపత్రి పాలయ్యారు. శనివారం సునీల్ కుమార్ అనే కార్మికుడి పరిస్థితి విషమించడంతో ఆయన శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. అయితే ఐసర్ వద్ద కార్మికులకు ఏర్పాటు చేసిన నివాస ప్రాంతంలో కనీస మౌలిక వసతులు లేకున్నా, కార్మికులు తరచూ అనారోగ్యం పాలవుతున్నా సదరు కంపెనీ పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితులు తలెత్తాయని తెలుస్తోంది. కార్మికుల అశ్వస్థత విషయం వైద్యాధికారులు తెలియడంతో ఆదివారం కంటితుడుపు చర్యగా మెడికల్ క్యాంపు నిర్వహించి మమ అనిపించారు. అయితే ఐజర్ వద్ద పరిస్థితులు అదుపులోకి రాని పరిస్థితి. కొందరు తీవ్రఅనారోగ్యం భారినపడి ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లినా వారి ఆచూకీ తెలియడం లేదు. కొందరు తీవ్ర భయాందోళనలకులోనై కంపెనీ వారికి కూడా చెప్పకుండా బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం. ఐజర్ వద్ద భవన నిర్మాణరంగా వలస కార్మికుల పట్ల ఇంత వివక్ష జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. కనీసం ఐసర్ వద్దా ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారు వారి వివరాలు కూడా అధికారుల రికార్డుల్లో లేకపోవడం దురదష్టకరం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అయితే నిర్మాణంలో భాగస్వాములైన వలస కార్మికులకు సత్వరమే అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి, నివాస ప్రాంతంలో కనీస మౌలిక వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలి: సిఐటియు

జంగాలపల్లి ఐసర్ వద్ద భవన నిర్మాణరంగా వలస కార్మికుల కేటాయించిన నివాస ప్రాంతాన్ని ఆదివారం సిఐటియు నాయకులు పరిశీలించారు. అక్కడ కార్మికులకు కేటాయించిన రేకుల షెడ్లను, అపరిశుభ్ర పరిస్థితులను చూసి విస్తుపోయారు. కార్మికులకు కేటాయించిన నివాస ప్రాంతం పశువుల కొట్టం కంటే దారుణంగా ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రంగయ్య వాపోయారు. డీఈసీ కంపెనీ నిర్లక్ష్యం వల్లే సునీల్ కుమార్ అనే కార్మికుడు మతి చెందాడనీ, ఆయన కుటుంబానికి కంపెనీ రూ.25లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనారోగ్యం పాలైన కార్మికుల వైద్య సదుపాయాలకయ్యే ఖర్చు మొత్తాన్ని కంపెనీ భరించాలని స్పష్టం చేశారు. వలస కార్మిక చట్టాలను అమలు చేసి కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా నీట్...



చిత్తూరులో నీట్ పరీక్ష దృశ్యాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరులో నీట్ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈపరీక్ష రాసేందుకు 912 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 883 మంది పరీక్షకు హాజరయ్యారు. 29 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. నగరంలోని బివి.రెడ్డి సీనియర్ సెకండరీ స్కూలు, బందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్కే జూనియర్ కాలేజీలలో పరీక్ష నిర్వహించారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలలోకి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు అనుమతించారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5:20గంటల వరకు జరిగింది. ఎన్‌టిఏ మార్గదర్శకాల ప్రకారం నీట్ పరీక్ష సజావుగా నిర్వహించామని చిత్తూరు సిటీ కోఆర్డినేటర్ టీవీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి -గంగాధరనెల్లూరు: చిత్తూరు- తచ్చూరు నేషనల్ హైవేలో భూములు కోల్పోయి రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు మీనవేషాలు వేయడం సరైనది కాదని, వెంటనే చెల్లించాలిని సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. ఆదివారం గంగాధర నెల్లూరు మండలంలో జరుగుతున్న రోడ్డు పనులను సిపిఎం నేత పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు- తచ్చూరు నేషనల్ హైవే పరిధిలో జిల్లాలో 8 మండలాల్లో భూములు సేకరణ చేశారని, అయితే 2013 భూసేకరణ చట్టప్రకారం రైతులకు నష్టపరహారం చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్యం వహించారని అన్నారు. కొంతమందికి అరకొర చెల్లించినప్పటికీ ఇంకా అనేకమందికి నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రైతులు ఆఫీసులు చుట్టూ తిరుగుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ఇక్కడికి.. అక్కడిక.. వెళ్ళండి అని తిప్పించుకుంటున్నారని చెప్పారు. రైతులకు నష్టపరిహారం మాత్రం రావడం లేదన్నారు. ఈ హైవే వివరాలు కోసం నేషనల్ హైవే ఆఫీసులో అడిగినా అక్కడ ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. బిఎన్.రెడ్డి కాలనీలో ఉన్న ఆఫీస్‌లో మాత్రం అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండరని, ఆర్డీవో ఆదేశించినా సమాచారం ఇవ్వకుండా సిబ్బంది తిప్పిస్తున్నారని విమర్శించారు. రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఉన్నతాధికారులు సమావేశాలు పెట్టిన సందర్భంగా చెప్తున్న తర్వాత పట్టించుకున్న పరిస్థితి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



ముసలయ్యగారిపల్లె వద్ద హైవే రోడ్డును పరిశీలిస్తున్న వాడ గంగరాజు

గ్రామీణ శ్రామికుల స్థితిగతులపై సర్వే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గ్రామీణ ప్రాంతాల్లో నడి వయస్సు యువకుల నుంచి పెద్దవారి వరకు ఎలాంటి పనులు చేస్తున్నారు, వారి ఆర్థిక స్థితి ఏమిటి, ఉపాధి కోసం ఎలాంటి పనిచేస్తున్నారు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు ఎలా ఉంది, శ్రమకు తగ్గవేతనం అందుతోందా లేదా...? అనే అంశాలను తెలుసుకోవడం కోసం సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) నేతలు కార్యకర్తలు గ్రామీణ శ్రామికుల స్థితిగతులపై సర్వే బాట పట్టారు.

భారత్ వెలిగిపోతోంది, సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో భారీమార్పు వచ్చిందంటూ ప్రచారం చేసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ప్రచారంలో నిజమెంతా తేచ్చేందుకు ఎర్రదండు కదిలింది. గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత, ఉపాధి కూలీలు ఇలా అన్ని సామాజిక తరగతులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల అట్టడగు స్థాయి నుండీ మధ్యతరగతి రైతు వరకు గత మూడేళ్ల కాలంలో వీరి జీవితాల్లో ఆర్థిక స్థితి మారిందా..? ఇంకా దిగజారిందా..? అనే విషయాలపై సమగ్ర విచారణ చేపట్టింది. ఆదివారం జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. చిత్తూరు జిల్లాలో



చిత్తూరు రూరల్ మండలం పచ్చనపల్లిలో సిఐటియు నేతలు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు జీడి నెల్లూరు మండలం తూగుద్రంలో సర్వే నిర్వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం, సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య, నగర కార్యదర్శి ప్రసాద్, చిత్తూరు రూరల్ మండలం పచ్చనపల్లిలో సర్వే చేశారు. జిల్లాలోని పలమనేరు రూరల్, గంగవరం, వీకోట, బైరెడ్డిపల్లి, పూతలపట్టుతోపాటు అనేక ప్రాంతాల్లో గ్రామీణ శ్రామిక సర్వే నిర్వహించారు.

జాబ్ కార్డులున్నా పనిలేదు.. పనుల కోసం పట్టణాలకు..!

గ్రామీణ శ్రామిక సర్వే ద్వారా చిత్తూరు నగరానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్తూరు రూరల్ మండలం దళిత సామాజికవర్గం పెద్దసంఖ్యలో ఉన్న పచ్చనపల్లి గ్రామంలో నిర్వహించిన సర్వేలోని అంశాలు ఇలా ఉన్నాయి. ఈ గ్రామంలో సుమారు 600 కుటుంబాలు ఉన్నాయి. ఈ కుటుంబాలకు చెందిన వారు ఎక్కువ మంది అసంఘటిత కార్మికులు. పురుషులు వివిధ రకాల గ్రామీణ శ్రామికులుగా వున్నారు. మహిళల్లో 100మందికి పైగా ఉపాధి హామీ పనులుకు వెళ్తారు (వీరి భాషలో కరువు పనులు) సంవత్సరానికి 40 లేదా 50 రోజుల పని దొరుకుతుంది. మిగతా రోజుల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తారు. 3 కిలోమీటర్ల దూరంలో నరసింగ రాయపేటలో ఉన్న హోటల్ పనికి పిలిస్తే 6 నుండి 10 మంది వెళ్తారు. ప్రస్తుతం మామిడి కాయలకోత సీజన్ కాబట్టి మామిడి తోపు యజమానులు తమ తమ మామిడి తోటల్లో కాయలు కోయడానికి ఎప్పుడు పిలుస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఒక రోజు ఉపాధిహామీ పనికి వెళ్తే రూ.150 నుండి 250లు వస్తుంది. జాబ్‌కార్డులు ఉన్నప్పటికీ పనులు ఇవ్వడం లేదు. హోటల్ పనికి వెళ్తే రోజుకు రూ.200లు వస్తుంది. గ్రామంలో ఆరుగురు స్వయం ఉపాధిగా టైలరింగ్, ఎంబ్రాడీయింగ్ చేస్తారు. ఇది కూడా రోజు పనిఉండదు. గ్రామం పక్కన చిన్న సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నప్పటికి రోజూ వారి పనికి పిలుస్తారోయని ఎదురు చూపులు. అదేవిధంగా 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రావిటా ఫ్యాక్టరీలో రోజువారి పనికి ఎదురు చూస్తున్నారు. భవన నిర్మాణానికి సంబంధించి 156మంది ఉన్నారు. ఇందులో ప్రధానంగా పెయింటర్స్ 120మంది ప్రధానంగా చిత్తూరుకు, కొందరు బెంగళూరుకు పనులు కోసం వెళు తున్నారు. గ్రామంలో 20మంది వరకు డప్పులు కొట్టే వారు ఉన్నారు (తోటీలు) వీరిని అశుభ కార్యక్రమాలు, పెళ్లిళ్లు, ఉత్సావాలకు పిలిస్తే వెళ్తారు. లేదంటే చిత్తూరు లో ఉడిపి హోటల్ నుండి షేర్‌ఆటో నడుపుతారు. ఎవరికీ కూడా స్థిరఆదాయం ఉండదు ప్రతిరోజు పనిదొరకదు.

గ్రామంలో ఆరుగురు ట్రాక్టర్ డ్రైవర్లు ఉండి తమ యజమానులు ఏగ్రామానికి వెళ్లమంటే అక్కడకు వెళ్తారు. ఈ గ్రామశ్రామికులకు అనారోగ్యం ఉంటే 3కిలోమీటర్ల దూరంలోని ఎన్ఆర్ పేటలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తే సాధారణ జలుబు, దగ్గు ఇతర చిన్నచిన్న వైద్యం కోసం ఒక సంవత్సరానికి సుమారు రూ.2000 నుండి 2500ల వరుకు వైద్యం కోసం ఖర్చుపెట్టాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో చిత్తూరు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యపరీక్షలు, వైద్యం కోసం వెలకు వెలు ఖర్చు చేయాల్సి వస్తోంది.

కంపు భరించలేకపోతున్నాం..!

● అంగన్వాడీ సెంటర్ ఎదుట చెత్త సంపద కేంద్రం ● ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నారులు ● ఎంపీడీఓకు స్థానికుల ఫిర్యాదు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలం పరిధిలో తిప్పినాయుడు పల్లి పంచాయతీ ఉంది. అదే గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంగన్వాడీ కేంద్రం ముందు అధికారులు చెత్త సంపద కేంద్రాన్ని నిర్మించారు. ఆ పంచాయతీల్లో ఉన్న గ్రామాలలో చెత్తను సేకరించి అక్కడ తొట్టిలలో నిల్వ ఉంచి, ఎరువులను తయారుచేసి సంపదను సష్టించడమే సంపద కేంద్రం ఉద్దేశ్యం. అయితే ముందు చూపు లేని అధికారులు అక్కడ డంపింగ్ యార్డ్‌ను నిర్మించారు. అక్కడ నిల్వ ఉన్న చెత్త వల్ల దుర్వాసన వెదజల్లుతుంది. అంగన్వాడీలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులు ఇబ్బందిగా ఉందని స్థానికులు అంటున్నారు. చుట్టూ నివాసం ఉన్న కుటుంబాల వారికి ఇబ్బందిగా ఉందని వారు



వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను జన ఆవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు నివేదిక పంపించాం



తిప్పినాయుడు పల్లిలోని డంపింగ్ యార్డ్ వల్ల అంగన్‌వాడీ చిన్నారులు, ఇటు గ్రామస్తులు, సర్పంచ్ ఇబ్బందిగా ఉందని ఫిర్యాదు చేశారు. మేము అక్కడికి వెళ్లి పరిశీలించి పై స్థాయి అధికారులకు నివేదిక పంపిస్తాం. డంపింగ్ యార్డ్‌ను మార్చేందుకు ప్రయత్నం చేస్తాం. పై స్థాయి అధికారుల నుంచి ఆదేశాలు రావాలి

-బి.సుధాకర్ రావు ఎంపీడీవో, వెదురుకుప్పం మండలం

సెంటర్‌ను మార్చుతాం

తిప్పినాయుడు పల్లిలోని అంగన్ వాడీ సెంటర్ దగ్గర డంపింగ్ యార్డ్ ఉండటం వాస్తవమే. గ్రామస్తులు, చిన్నారులకు ఇబ్బం దిగా ఉందని పై స్థాయి అధికారులకు తెలియ పరిచాం. వెంటనే ఆ సెంటర్‌ను పక్కనే ఉన్న సెంటర్లకి తరలించి చిన్నారులకు ఇబ్బంది లేకుండా చూస్తాం

-పద్మ సునంద, సిడిపిఒ కార్వేటినగరం ప్రాజెక్టు.



తెలియజేశాం..స్పందించాలి

గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డ్ నుంచి దుర్వాసన వస్తుందని ఎంపీడీవో సుధాకర్ రావుకు తెలియపరచాం. అధికారులు స్పందించి వేరే చోటుకి మార్చాలి

- బి.రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్, తిప్పినాయుడు పల్లె.



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని మదర్ థెరిసా విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆ కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించినట్లు అకడమిక్ అధికారి రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ పోటీలలో మొత్తం 36 జట్లు పాల్గొనగా అందులో 16 జట్లు విజయం సాధించాలని, ఆటల్లో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులకు పలమనేరు సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలతో పాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించినట్లు వారు తెలియజేశారు. ఈ క్రీడలు మంగళవారం వరకు కొనసాగుతాయని, క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు కల్పించి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పనిచేయాలి: ఎంపీపీ



ప్రజాశక్తి-వి.కోట: మండల పరిధిలోని స్వయం సహాయక సంఘాల పర్యవేక్షణకు పనిచేసే సంఘమిత్రలు, విఒ లీడర్లు, సిసిలు, ఆ పై అధికారులు ఎవరైనా సరే పారదర్శకంగా పనిచేయాలనుకుంటేనే ఉండండి లేదా స్వచ్ఛందంగా తొలగిపోవాలని ఎంపీపీ యువరాజ్ తెలియజేశారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘమిత్రల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తన పాలనలో ఏ శాఖలో కూడా అవినీతికి చోటు లేకుండా కొనసాగిస్తున్నారని తెలిపారు. మండల పరిధిలోని తోటకనుమ పంచాయతీ మోర్నపల్లి గ్రామ వెలుగు సమాఖ్య సంఘంలో చోటు చేసుకున్న సంఘటనపై వారు స్పందిస్తూ ఎమ్మెల్యే స్వగ్రామంలో జరిగిందని భావిస్తున్న వెలుగు అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తామని అంతవరకు వీటిని రాజకీయ స్వప్రయోజనాలకు వాడుకోరాదని సూచించారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తమీం ఖాన్, మండల సచివాలయ కన్వీనర్ కిషోర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు భూపతి యాదవ్, ఎంపీటీసీ అరుణాచలం, వెలుగు సీసీ, సంఘమిత్రలు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా వేరుశనగ విత్తనాలు



ప్రజాశక్తి-సోమల: మండలంలోని రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసేందుకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ 2023 ఖరీఫ్‌లో రైతులు వేరుశనగ విత్తనాలు పొలాలలో వేసేందుకు మండలంలోని రెండు రైతు భరోసా కేంద్రాలలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలంలో మిగిలిన అన్ని రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ విత్తనాలు రాగానే పంపిణీ చేస్తామని తెలిపారు. మండలానికి మొత్తం1395 క్వింటాళ్లు రానున్నాయని ప్రస్తుతం కందూరు, వల్లిగట్ల రైతు భరోసా కేంద్రాలలో 319 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ ఆదేశాలు రాగానే పంపిణీ చేస్తామని తెలిపారు. 30 కేజీల సబ్సిడీ వేరుశనగ విత్తనాల ధర రూ.1674 లుగా ప్రభుత్వం నిర్ణయించినట్లు, విధి విధానాలు రాగానే రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

నూతన ఎస్సైని కలిసిన దళిత నాయకులు



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై శ్రీనివాసులును మండలానికి చెందిన దళిత నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు దళిత నాయకులతో మాట్లాడుతూ మండలంలో నేరాలు అదుపు చేయడానికి తన వంతు ఎక్కడా రాజీపడకుండా విధులు నిర్వహిస్తానని, అందుకు దళిత నాయకుల సలహాలు, సహకారాలు అందించాలని, సమస్యలను తన దష్టికి తీసుకొచ్చేటప్పుడు అందులో ఎటువంటి తప్పులు దొర్లకుండా న్యాయమైన సమస్యలు తీసుకురావాలని సూచించారు. సమస్యలో స్పష్టత ఉంటే తొందరగా పరిష్కరించడానికి వీలుంటుంది అన్నారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అనుమానపు వ్యక్తులు తచ్చాడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్సైని కలిసిన వారిలో మాలమహానాడు మండల అధ్యక్షులు మంజునాథ్, తిప్పన్నా, అమర నారాయణ, రెడ్డప్ప, ఎల్లప్ప, రంగప్ప, కష్ణప్ప పాల్గొన్నారు.

'ప్రజా మనిషి విక్రమ్'



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజా మనిషి విక్రమ్ అని మాజీ ఏఎంసీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్నారై విక్రమ్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి సేవా భావం కలిగిన వ్యక్తిని గ్రామంలోని విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి వారి ఎదుగుదలకు సహాయ సహకారాలు అందించారన్నారు. అనంతరం కేకు కట్ చేసి పంచారు. అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు, సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జనార్దన గౌడ్, వైద్యాధికారి శిరీష, వంశీ, సుదర్శనం నాయుడు, పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అడిషనల్ క్వాంటమ్‌ను అదే నెల పెన్షన్‌తో చెల్లించాలి'

ప్రజాశక్తి-పలమనేరు: అడిషనల్ క్వాంటమ్ 70, 75, 80 సంవత్సరాలకు సంబంధించిన నగదు ప్రయోజనం అదే నెల పెన్షన్‌తో కలిపి చెల్లించాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పలమనేరు శాఖా అధ్యక్షులు మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో పెన్షనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల జన్మదిన తేదీ, వారి చెల్లించిన కమ్యూటేషన్ తేదీలు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ సభ్యులకు నెలల తర్వాత అడిషనల్ క్వాంటంను మంజూరు చేయడం అలాగే కమ్యూనికేషన్ కాలం ముగిసిన వారికి ఆపకపోవడం జరుగుతుందని తెలిపారు. జీవన్ ప్రమాణంతో పాటు పెన్షనర్లు ఈకేవైసీ కూడా సకాలంలో చేయించుకోవాలన్నారు. జీవో నెంబర్ 66, 67 సంబంధించి డిఎ లపై



అవగాహన కల్పించారు. గతంలో ఇచ్చిన జీ ఓ ల ప్రకారం పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సహ అధ్యక్షులు రత్నారెడ్డి, సంఘం ఉపాధ్యక్షులు గురుమూర్తి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

కురబ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం



ప్రజాశక్తి-శాంతిపురం: చిత్తూరు జిల్లా కురుబ సంక్షేమ సంఘం మండలానికి చెందిన మరసన పల్లి ఎం సుబ్రహ్మణ్యంను ఎంపిక చేస్తూ ఆదివారం రాష్ట్ర కురుబ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు ఉత్తర్వులిచ్చారు. పుంగనూరులో జిల్లా కార్యవర్గ నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షు డిగా శాంతిపురం మండలం మొరసనపల్లి గ్రామానికి చెందిన ఎం సుబ్బుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుబ సంక్షేమ సంఘం బలోపేతానికి ఎనలేని కషి చేయడంతో ఆయనకు ఈ పదవి లభించింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు మాట్లా డుతూ తనకు పదవి రావడానికి కషిచేసిన రాష్ట్ర కురుబ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులుకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: పుంగునూరు నియోజకవర్గ కురవ సంఘం అధ్యక్షుడిగా రొంపిచెర్లకు చెందిన కోటా వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కార్యవర్గ ఎన్నికలు పుంగునూరులో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా పులిచెర్లకు చెందిన సి.కొండయ్యను ఎన్నుకున్నారు. నియామక పత్రాలను రాష్ట్ర కురవ సంఘం అధ్యక్షులు జి.శ్రీనివాసులు అందించారు. ఈ సందర్భంగా కోటా వెంకటరమణ మాట్లాడుతూ కురబలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని తెలిపారు. కురబలు విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలో రానివ్వడానికి తమ వంతు కషి చేస్తామని తెలిపారు. తమ నియామకానికి కషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు జి శ్రీనివాసులకు కతజ్ఞతలు తెలిపారు.



భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని అమ్మపల్లి వద్ద నిర్వహిస్తున్న ద్రౌపదీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన వధ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి గ్రామ వీధుల్లో అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు శ్రీకష్ణ, భీమ, అర్జున, నకుల, సహదేవ ఉత్సవ మూర్తులను ఊరేగించారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్యోధన వద ఘట్టం వద్ద భీముడు దుర్యోధనుడిని గంగమడుగు నుంచి తీసుకొచ్చే గట్టం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. అదే విధంగా దుర్యోధునుడు ఆలపించిన పద్యాలు పలువురిని కంట తడిపెట్టించింది. అనంతరం భీముని వేషదారి, దుర్యోధునుడిని వధించడం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ మొరవ గ్రామంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం దుర్యోధన వధ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు అగ్నిగుండం ప్రవేశం చేసి భక్తులు తమ కోర్కెలను తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. సుమారు 700 మందికి పైగా భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు బోడి రెడ్డి మోహన్ రెడ్డి, తారక్ రెడ్డిలు తెలిపారు.



వెదురుకుప్పం..

పదిలో బీసీ వసతిగృహ విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలోని బిసి వెల్ఫేర్ వసతి గహంలో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. మొత్తం 22 మంది విద్యార్థులు ఉండగా అందరూ ఉత్తమ ఫలితాలు కనబరిచారని, బాలుర హై స్కూల్‌లో చదువుతున్న వి.ధనుష్ అను బాలుడికి 532 మార్కులతో బీసీ వసతి గహం తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హాస్టల్ వెల్ఫేర్ అధికారి సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అదనపు తరగతుల ద్వారా తీర్చిదిద్ది, వారికి సరైన పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడంలో బీసీ వసతి గహంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

బాలికల పాఠశాల టాపర్‌గా కల్లూరు సమీరా బేగం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రొంపిచెర్ల జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ టాపర్‌గా కల్లూరు సమీరా బేగం 600 మార్కులకు గాను 568 సాధించి స్కూల్లో ప్రథమ స్థానంలోనూ మండలానికి తతీయ స్థానంలో నిలిచింది. స్కూల్ ఫస్ట్ రావడంతో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి విద్యార్థిని కల్లూరు సమీరా బేగంను అభినందించారు.



పది పరీక్షల్లో 'కస్తూరిబా' 92 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని విజలాపురం కస్తూరిబా స్కూల్లో పది పరీక్షల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ స్వరూప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో పాఠశాలలో మొదటి స్థానంలో అక్షయ 550 మార్కులు, ద్వితీయ స్థానంలో జమున 546 మార్కులు, తతీయ స్థానంలో జయంతి 530 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మంచి చదువులు అభ్యసించి మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వ సహకారంతో విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలతో పాటు అమ్మఒడి పథకం ద్వారా లబ్ధి పొందడం జరిగిందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘనంగా అభినందించారు.

మండలంలో 81 శాతం ఉత్తీర్ణత..!

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్ర వ్యాప్తంగా శనివారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రామకుప్పం మండలం విద్యార్థినీ, విద్యార్థులు 81 శాతం ఉత్తీర్ణత సాధించారని విద్యాశాఖాధికారి మహబూబ్ బాషా ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గత నెల జరిగిన పదవ తరగతి పరీక్షలకు 800 మంది హాజరయ్యారని, అందులో 644 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విజలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అఫ్రీన్ 570 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందన్నారు. అదేవిధంగా 561 మార్కుల తో రెండవ స్థానంలో పర్థీ, మూడవ స్థానంలో దేవిలు ఉత్తీర్ణత సాధించడం జరిగింది. మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల అభినందించారు.



అఫ్రీన్

ఉచిత వైద్య శిబిరం



ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని అబకల దొడ్డి నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కుప్పంకు చెందిన బిఆర్‌డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 115 మందికి డాక్టర్ దేవేంద్ర ప్రత్యేక పరీక్షలు చేశారు. మహిళలు, వద్ధులకు జనరల్ పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ దేవేంద్ర, పిఆర్ఓ వి.కేశవరాజు, రెడ్డి, హరి, స్కూల్ యాజమాన్యం సురేష్, నారాయణప్ప, బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: బాలపు బాలభవన్ నేతృత్వంలో ఈనెల 1వ తేదీ నుండీ స్థానిక తపోవనంలోని ఎస్ఎంఎస్ స్కూల్‌లో ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు డివైఈఓ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పూట రెండు గంటలు సయంత్రం పూట రెండు గంటల పాటు నిర్వహించే ఉచిత వేసవి శిక్షణా తరగతుల్లో పాఠశాల పిల్లలకు చిత్ర లేఖనం, బొమ్మల తయారీపై ఆసక్తి పెంచేలా నేర్పుతున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

బాధ్యతల స్వీకరణ




ప్రజాశక్తి-సోమల: మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వెంకటరమణ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకు ముందు వి.కోట బాలుర జడ్పీ హైస్కూల్‌లో పనిచేసే వారు. నూతన ప్రధానోపాధ్యాయులకు పాఠశాల ఇదివరకు ప్రధానోపాధ్యాయులు హరినారాయణ రెడ్డి, ఉపాధ్యాయ బందం ఘనంగా స్వాగతం పలికారు.

జడ్పిటిసికి ప్రముఖుల పరామర్శ



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి చీలాపల్లి సీఎంసీ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకొని ఈ మధ్యనే ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న మండల వైసీపీ కన్వీనర్, మండల జడ్పిటిసి సభ్యులు ఆర్ కేశవులు స్వగ్రామమైన చప్పిడిపల్లిలోని ఆయన నివాసానికి ఆదివారం స్థానిక సీనియర్ వార్డ్ మెంబర్ చంద్ర స్వామి, బైరెడ్డిపల్లి పంచాయతీ సచివాలయ కన్వీనర్ షాకీర్, మంజునాథ్, లియాఖత్, ఖాదర్ బాషా, మండల సోషల్ మీడియా కో-కన్వీనర్ కలిసి పరామర్శించారు.

సేవకులు సమాజానికి చాలా అవసరం: ఎమ్మెల్సీ



ప్రజాశక్తి-శాంతిపురం: జేపీ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్ లాంటి సేవకులు సమాజానికి చాలా అవసరమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఆయన్ను కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జేపీ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జేపీని అభినందిస్తూ జేపీ ఫౌండే షన్ ద్వారా ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. గత మూ డు నెలలుగా చేస్తున్న అన్నదాన కార్యక్రమం అమోఘం అంటూ ప్రశంసించారు. పార్టీలకతీతంగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమం ప్రజ ల మనసును చూరగొనడం అభినందనీయం అన్నారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో జేపీ ఫౌండేషన్ నిర్వాహకులు వెంకటేష్, మునిరెడ్డి, గడ్డురు రమేష్, అశోక్ గణా, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనదారుడు మృతి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ద్విచక్ర వాహనం, పాల వ్యాను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసు కుంది. సీఐ నరసింహారెడ్డి కథనం మేరకు వివరాలు... నల్లగాంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ నాయుడు కుమారుడు మురళీకష్ణ రాగిమానిపెంట నుంచి బంగారుపాళ్యానికి ద్విచక్రవాహనంలో వస్తుండగా, బంగారుపాళ్యం నుంచి బండ్ల దొడ్డికి వెళ్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో మురళీకష్ణకు తలకు తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మతి చెందాడు. శవ పంచనామా నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: దాసర్లపల్లి-దేవదొడ్డి జాతీయ రహదారిలోని రాగిమాను రచ్చ దగ్గర రూ.5550 లు గల కర్ణాటక రాష్ట్ర మద్యం, మోటారు వాహనాలను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ వెంకట నరసింహులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్టైన వారు ఓటేరుపాళ్యం గ్రామానికి చెందిన కె.సుబ్రహ్మణ్యం, ఆర్.వాసు దేవరెడ్డిగా తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మామిడి చెట్లపై ఏనుగుల గుంపు దాడి



ప్రజాశక్తి-సోమల: సదుం మండలం మొరవపల్లి పంచాయతీ పరిధిలోని బుర కాయల బండ, సంద్రాల్ల తిప్ప ప్రాంతాలలో ఏనుగుల గుంపు మామిడి తోటలపై దాడి చేసి కొమ్మలు విరిచి, కాయలను తిని తీవ్ర నష్టం కలిగించినట్లు ఈ ప్రాంత రైతులు తెలిపారు. అరిగెల ఎర్రయ్య అనే రైతుకు చెందిన మామిడి తోటపై శనివారం రాత్రి, ఆదివారం ఉదయం ఏనుగుల మందదాడి చేసి పలు మామిడి చెట్ల కొమ్మలు విరిచి, కాయలను నేలపడేసి నష్టం కలిగించినట్లు తెలిపారు. ఏనుగుల బారి నుంచి పంటలను కాపాడాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

విశ్రాంత తహశీల్దార్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ



ప్రజాశక్తి-కార్వేటినగరం: విశ్రాంత తహశీల్దార్ బలరామరాజు (85) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మతి చెందారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కార్వేటినగరంలోని వారి స్వగహానికి చేరుకుని ఆయన మత దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ బలరామరాజు కుటుంబ సభ్యులు వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివద్ధికి ఎనలేని కషి చేశారని తెలిపారు. అలాగే ఆయన బుద్ధిమాంధ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి సేవలు అందించారని, ద్రౌపదమ్మ ఆలయం ఆధ్యక్షుడిగా ఆలయ అభివద్ధికి కషి చేశారని కొనియాడారు. ఎంపీపీ లతబాలాజీ, మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, సుబ్రమణ్యస్వామి ఆలయ అధ్యక్షుడు కేశవరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

పాలసముద్రం: మండలంలోని వనదుర్గాపురం పంచాయతీలో అకస్మాత్తుగా మతి చెందిన చిరంజీవికి ఆదివారం జరిగిన కర్మక్రియలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా చిరంజీవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి



ఢిల్లీ ప్రియ (పాత చిత్రం)

ప్రజాశక్తి-నాగలాపురం: నాగలాపురం మండలంలోని సుబ్బానాయుడుకండ్రిగ వద్ద రోడ్డుపై నిలుచుకొని ఉన్న చంద్రబాబు కుమార్తె ఢిల్లీ ప్రియ (10) అనే బాలికను తమిళనాడుకు చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం పై వేగంగా వెళ్తూ ఈనెల మూడవ తేదీ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బాలికకు తీవ్ర గాయాలైన బాలిక అపస్మారక స్థితిలోకి చేరుకుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై హనుమంతప్ప హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని గాయాలు పాలైన బాలికను మెరుగైన వైద్య చికిత్స కోసం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలిక ఆసుపత్రి ఖర్చులకు ఎస్సై ఆర్థిక సహాయం సైతం చేసి తన ఉదార మనస్తత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ క్రమంలో బాలికను ఢీకొని వెళ్లిపోతున్న తమిళనాడుకు చెందిన ఇద్దరు యువకులు అదుపులోకి తీసుకొని బైకును స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం జరిగిన 4 రోజులుపాటు తిరుపతి చిన్న పిల్లల వైద్యశాలలో ఐసీయూ లో వైద్యం చేసినా ఫలితం లేకాపోయింది. ఆదివారం మధ్యాహ్నం బాలిక తుది శ్వాస విడిచింది. బాలిక మతితో సుబ్బానాయుడుకండ్రిగ ఎస్టీ కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. బాలిక మతదేహాన్ని వైద్యశాల నుంచి సుబ్బానాయుడు కండ్రిగకు తరలించారు.